


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

సోమవారం 10 నవంబర్ 2025

పేజీలు - 08




• అధిష్టానం సర్వే..

# ఆ ఇద్దరు.. మారాలి?






టీడీపీ అంతర్గత సర్వేలో మన ఎమ్మెల్యేలు..బెటరే

మెరుగుపడ్డ పనితీరు..

పెన్షన్లు, సీఎంఆర్ఎఫ్ పంపిణీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో ముందున్న నేతలు

అయితే.. ఆ ఇరువురు మరింత దూకుడు పెంచాలి

జిల్లా ఎమ్మెల్యేల పనితీరుపై సానుకూల ధృక్పథంతో అధినేత

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణ కట్టుతప్పుతోంది. నేతలు నోరుజారుతున్నారు. ఒకరిపైఒకరు విమర్శలు.. ఆరోపణలతో రోడ్డెక్కుతున్నారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, విజయవాడ ఎంపీ కేశినేని నాని వ్యవహారంతో నేతలు హద్దులు దాటుతున్నారన్న విషయం స్పష్టమైంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కీలక నేతలు ప్రజలకు.. పార్టీ.. ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ అధిష్టానం గత నెలలో ఎమ్మెల్యేల పనితీరుపై అంతర్గత సర్వే నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సర్వే నివేదిక సీఎం చంద్రబాబుకు చేరింది. అందులో 48 మంది ఎమ్మెల్యేలు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్పష్టమైంది. వారికి నోటీసులు ఇవ్వాలని అధినేత ఆదేశించారు. దీంతో ఎమ్మెల్యేల్లో అలజడి మొదలైంది. ఈ జాబితాలో కడపకు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు లేనప్పటికీ అధిష్టాన అంతర్గత సర్వేలో ఎమ్మెల్యేలు పాస్ మార్కులతో గట్టెక్కినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు ఇరువురు ఎమ్మెల్యేల పనితీరు బాగుంది అనే అభిప్రాయం వ్యక్తం కాగా, మరో ఇరువురి పనితీరు పరువాలేదు అనే సమాదానం ఎక్కువగా వినిపించినట్లు తెలుస్తోంది. ఈ సర్వే ఆధారంగా అధిష్టానం నుంచి ఇరువురు ఎమ్మెల్యేలకు నూటికి 65 నుంచి 70 శాతం మార్కులు పడగా, ఇరువురు మాత్రం 40- 45 మార్కులతో పాసైనట్లు సమాచారం. ఇరువురు ఎమ్మెల్యేల పనితీరు మరింత మెరుగుపడాలని అధిష్టానం సూచించినట్లు సమాచారం.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు పాలనా వ్యవహారాలపై నిబద్దత, నిజాయితీతో వ్యవహరిస్తూ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నారు. ఏడాదిన్నర క్రితం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాన్ని పునర్‌నిర్మించే పనిలో ఇరువురు బిజీగా ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అదే బాటలో నడవాలని చెబుతున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి మిగతా 2పేజీలో

బరితెగించిన..

## రేషన్ మాఫియా

పోలీసులనే చంపేందుకు వెనుకాడని స్మగ్లర్లు

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరులో రేషన్ మాఫియా బరి తెగించే చర్యలకు పాల్పడింది. వారి రేషన్ అక్రమ రవాణాకు అడ్డు వస్తారని ఏకంగా పోలీసులనే చంపేందుకు వెనుకాడ లేదు. వివరాల్లోకెళితే రామేశ్వరం రేషన్‌షాప్ నుంచి అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా స్పెషల్ పార్టీ పోలీసులు అడ్డుకున్నారు. వాహనాన్ని వెంబడించి సాయిబాబా గుడి వద్ద పట్టుకున్న స్పెషల్ పార్టీ పోలీసులు బ్లు కోట్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలోపు బియ్యం అక్రమంగా తరలిస్తున్న అతని కుమారుడు అక్కడికి చేరుకున్నాడు. ..మిగతా 2పేజీలో

దువ్వూరు పోలీస్‌స్టేషన్‌లో...

## రికార్డులు తనఖీ


8లో

అంగరంగ వైభవంగా డిసిసిబి చైర్మన్

## మంచూరు సూర్యనారాయణ రెడ్డి గృహప్రవేశం



బద్వేల్, మేజర్‌న్యూస్: కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేల్‌లోని ఎన్జీవో కాలనీలో నూతనంగా నిర్మించిన నివాస గృహప్రవేశం కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గృహప్రవేశం చేశారు. కుటుంబ సభ్యులు సాంప్రదాయ పద్ధతిలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బద్వేల్ నియోజకవర్గంలోని ప్రజలు, ..మిగతా 2పేజీలో

అభివృద్ధికి నోచుకోని

## నగర వీధులు


2లో

కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగ రంలోని పలు వీధుల్లో మౌలిక సదుపాయాల కొరత కారణంగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పేరుకే నగరపాలక సంస్థగా ఉన్న, ఆయా

ఈ రోడ్లపై

## నడిచేదెలా సారూ

ఇబ్బందుల్లో ప్రజలు

పట్టించుకోని అధికారులు

పులివెందుల,మేజర్‌న్యూస్:



వార్త 4వ పేజీలో

అంబవరం చెరువు నుంచి

## కాలువలకు నీరు

నీరు వదిలిన - పుత్తా నరసింహారెడ్డి


8లో

కక్ష కట్టారు..

## కడ తేర్చారు



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : కడప నగరంలో ఆదివారం తెల్లవారుజామున అమీన్ ఫంక్షన్ హాల్ వద్దఓ వ్యక్తిపై కత్తితో ..మిగతా 2పేజీలో

# బరితెగించిన రేషన్ మాఫియా

(మొదటి పేజీ తరువాయి)

వాహనం పక్కన పెడతానన్న సాకుతో పోలీసులపై ఎక్కించబోయినట్లు సమాచారం. త్రుటిలో పోలీసులు తప్పించుకోవడంతో ఆ వ్యక్తి వాహనం తీసుకుని పరారయ్యాడు. దీంతో స్మగ్లర్ కోసం ప్రొద్దుటూరు పోలీసులు గాలిస్తున్నట్లు తెలిపారు. శనివారం రాత్రి నుంచి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. వాహనంతో సహా పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పడి వెతుకుతున్నారు. పోలీసు ఉన్నత అధికారులు ఈ ఘటనను సీరియస్గా తీసుకుని స్మగ్లర్లను పట్టుకోవాలని డిఎస్పీకి ఆదేశాలు ఇచ్చారు. త్వరలోనే నిందితుని పట్టుకుంటామని వన్ టౌన్ సిఐ తిమ్మారెడ్డి తెలిపారు.

# కక్ష కట్టారు.. కడ తేర్చారు

(మొదటి పేజీ తరువాయి)

విచక్షణ రహితంగా పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పెద్ద దర్గా ఉరుసుకు శనివారం రాత్రి నగరంలోని కుమ్మరి కుంట ప్రాంతానికి చెందిన షేక్ గౌస్ బాషా (18) అలియాస్ అబూబకర్ కుటుంబ సభ్యులతో కలిసి రావడం జరిగిందన్నారు. గతంలో అబూజ తో గౌస్ బాషకు ఓ మహిళ విషయంలో మనస్పర్ధలు ఉండేవని వీటిని మనసులో ఉంచుకొని అతని దగ్గరకు వెళ్లి గొడవకు దిగడం జరిగిందని అక్కడే మరి కొంతమంది అబూజర్కు తోడై గౌస్ బాషను ఉరుసు నుండి బయటకు తీసుకెళ్లి ఇద్దరి మధ్య మాట మాట పెరిగి యూసుఫ్ అనే వ్యక్తి గౌస్ బాషను కత్తితో పొడవడంతో అతను చనిపోయాడని తెలిపారు. హత్యాయత్నానికి పాల్పడ్డ వారందరినీ పట్టుకొని కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

## శివ పార్వతుల కళ్యాణోత్సవానికి తరలిరండి

## పొలతల చైర్మన్ సిరిగిరెడ్డి రాజారెడ్డి

**పెండ్లిమర్రి, మేజర్న్యూస్:** ఈరోజు ఉదయం 9 గంటలకు పొలతల క్షేత్రంలో జరుగు శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి .నరసింహారెడ్డి , కమలాపురం శాసనసభ్యులు కృష్ణ చైతన్య రెడ్డి హాజరవుతున్న ట్లు ఓ ప్రకటనలో తెలిపారు. కావున భక్తాదులందరూ స్వామివారి కల్యాణోత్సవానికి హాజరై కనులారా వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించ వలసినదిగా కోరారు..

## వైభవంగా డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గృహప్రవేశం

(మొదటి పేజీ తరువాయి)



స్నేహితులు, బంధువులు,నాయకులు, కార్యకర్తలతో పాటు ఇతర జిల్లా, కర్ణాటక రాష్ట్రం నుండి రాజకీయ ప్రముఖులు, కాంట్రాక్టర్లు, బిజినెమెన్ లు పాల్గొన్నారు పదివేల మందికి పైగా భోజనాల ఏర్పాట్లు చేశారు ఇందుకు అవసరమైన ప్రత్యేక షెడ్లను నూతన గృహ పరిసరాలలో నిర్మించారు గృహప్రవేశ కార్యక్రమానికి విచ్చేసిన రాజకీయ ప్రముఖులకు మంచూరు సూర్యనారాయణరెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం పట్టు శాలువా కప్పి పూలమాలతో సత్కరించి స్వీట్ బాక్స్, సత్యనారాయణ స్వామి వ్రత ప్రసాదాలను అందజేశారు. కడప జిల్లా టిడిపి శ్రీనివాసులు రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, కడప బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, వంగల శశి భూషణ్ రెడ్డి తదితర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు, అట్లూరు మండలం నుండి భారీ ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, గృహప్రవేశానికి తరలివెళ్లారు ఈ కార్యక్రమంలో కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, మంచూరు సుజాత, మంచూరు మనీషా రెడ్డి, మంచూరు తేజేశ్వర్ రెడ్డి, అట్లూరు మండల క్రియాశీల నాయకుడు అరవ శ్రీనివాసుల రెడ్డి, మండల ఇన్చార్జి పోతిరెడ్డి రెడ్డయ్య అట్లూరు టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి, ముని రెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున్రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, చెంచిరెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మీనాక్షి రెడ్డి, సాంబశివారెడ్డి, కుప్పయ్య, టీచర్ సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఆ ఇద్దరు.. మారాలి?

(మొదటి పేజీ తరువాయి)

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకుంటూ ఎమ్మెల్యేలు దారి తప్పకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అవసరమైన సందర్భంలో నేతలను హెచ్చరిస్తూ వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ పరంగా అధిష్టానం కూడా ప్రతి రెండు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు చేసి ప్రత్యేక నివేదికలు తెప్పించుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు, ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల అమలుపై ప్రజల సంతృప్తి స్థాయితో ఎమ్మెల్యేల పనితీరుపై ప్రత్యేకంగా సర్వేలు నిర్వహించారు. ఐవీఆర్ఎస్ సర్వే, పార్టీ అంతర్గత సర్వే, ప్రభుత్వపరంగా ఇంటలిజెన్స్ సర్వేలన్ని క్రోడికరించి ఎమ్మెల్యేల పనితీరును అధినేత అంచనా వేస్తుంటారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో పార్టీ నేతలు క్రమశిక్షణ కట్టుతప్పుతున్నారు. నోటికి పనిచెబుతూ ఇష్టానుసారంగా తోటి నేతలపై విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధినేత, సీఎం చంద్రబాబు గత రెండు నెలల నివేదికను పరిశీలించారు. పార్టీ నేతలు ఇచ్చిన ఫీడ్బ్యాక్పై చూసి ఎమ్మెల్యేలపై ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. 48 మంది ఎమ్మెల్యేలు పార్టీ పట్ల, ప్రభుత్వ కార్యక్రమాల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వారికి నోటీసులు జారీ చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు. ఈ ఘటనతో ఎమ్మెల్యేల్లో అలజడి మొదలైంది.

**ఆ ఇద్దరు మరింత మెరుగుపడాలి?..**

కడప జిల్లాకు సంబంధించి కడపలో ఆర్.మాధవీరెడ్డి, కమలాపురంలో పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరులో నంద్యాల వరదరాజుల రెడ్డి టీడీపీ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. వీరి నలుగురిపై పలు కోణాల్లో సర్వే జరిగింది. మద్యం, భూకబ్జాల్లో ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందా? అనే అంశంపై లోతైన విచారణ జరిగినట్లు తెలుస్తోంది. అదే విధంగా ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉన్నారా?, ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలు, పార్టీ కార్యకర్తలు సంతృప్తిగా ఉన్నారా?, నమ్మకాన్ని పొందగలుగుతున్నారా.. అనే అంశంపై కూడా సర్వేలో ఆరా తీశారు. ప్రభుత్వ పథకాలను ఏ మేరకు ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు?, పెన్షన్ల పంపిణీ, ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ వంటి వాటిలో పాల్గొంటున్నారా?, నిజమైన లబ్దిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారా?, పార్టీ క్షేత్రస్థాయి అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.. కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారా..వంటి అంశాలపై సర్వే చేశారు. ఈ సర్వే నివేదికపైనే శనివారం సీఎం చంద్రబాబు కొంత మంది ఎమ్మెల్యేలపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సర్వేలో కడప జిల్లాకు సంబంధించిన నలుగురు ఎమ్మెల్యేలు పరవాలేదు అనిపించినప్పటికీ అధిష్టానం తీసుకున్న ప్రామాణికం ప్రకారం ఇరువురు ఎమ్మెల్యేలు మాత్రమే 70 శాతం సాధించినట్లు తెలుస్తోంది. వీరు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తున్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గత ఆరునెలలకు ఇప్పటికీ వీరి పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించినట్లు టీడీపీ అధిష్టానం సైతం అంగీకరిస్తోంది. అయితే ఎంత నిబద్ధతతో పనిచేసినా నేతల మధ్య నెలకొన్న గ్రూపు రాజకీయాల కారణంగా కొన్ని ఆరోపణలు, విమర్శలు తప్పటం లేదు. సొంత పార్టీ కార్యకర్తల కంటే ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, కొన్ని విషయాల్లో అనుచరులను అదుపు చేయడం లేదనే ఆరోపణలు ఈ ఇరువురు ఎమ్మెల్యేలపై వినిపిస్తోంది. దీనిపై జాగ్రత్తగా వ్యవహరించాలని అధినేత చంద్రబాబు సైతం ఇరువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు సమాచారం. ఇక మిగిలిన ఇరువురు మాత్రం 45 శాతంతో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం, తమ వద్దకు వచ్చే ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండటంతో వీరు ఆయా నియోజక వర్గాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు.

అయితే వీరు మరింత దూకుడు పెంచాలని, వ్యక్తిగత వ్యవహారాలు ఎలా ఉన్నా ప్రజలకు మరింత చేరువ కావాలనే వాదన బలంగా వినిపిస్తోంది. ఈ క్రమంలో కడప జిల్లా ఎమ్మెల్యేల పనితీరుపై అధినేత సానుకూల ధృకృథంతోనే ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

# అభివృద్ధికి నోచుకోని నగర వీధులు

## కరువైన మౌలిక సదుపాయాలు - ప్రధాన సమస్యలు సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువలు

## నిమ్మకు నీరెత్తినట్లు కార్పొరేషన్ అధికారులు





వీధుల్లో కనీస వస తులు లేక స్థానికులు సతమతమవుతున్నారు. ఫలి తంగా శివారు ప్రాంతాలు సదుపాయాలు లేక గ్రామాలను తలపిస్తున్నాయి. కొన్ని సంవత్సరాల తరబడి నగరపాలక సంస్థలో అటు పాలకవర్గాలు మారుతున్న ఇటు అధి కారులు మారుతున్న ప్రజలకు అందా ల్సి న మౌలిక వసతులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నది. రామకృష్ణ నగర్, మృత్యుంజయ కుంట, బుడ్డాయి పల్లె, సాగర్కాలనీ, ఎలక్ట్రి షన్ కాలనీ, తిలక్ నగర్, వైయస్సార్ కాలనీలు సమస్యల సుడిగుండంలో చిక్కు కున్నాయి. మౌలిక వసతులు అభివృద్ధికి నోచుకోలేదు. రహదారి వసతి మట్టి రోడ్లపైనే ప్రయాణం చేస్తున్నారు. విద్యుత్ దీపాల కోసం ఏర్పాటుచేసిన స్తంభా లు అలంకారప్రాయమే అవి సక్రమంగా వెలగక ఇళ్ల చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో రాత్రి వేల పాములు కీటకాల బెడదతో స్థానికులు సతమతమ వుతున్నారు. డ్రైనేజ్ కాలువలు నిర్మించక పోవడంతో నివాసాల ఎదుట చిన్న పాటి గుంతల్లో ఇళ్ల నుంచి విడిచిపెట్టే వ్యర్థ నీటిని నిలువ చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది ఫలితంగా దోమలు బెడద, దుర్వాసన భరిం చలేకపోతున్న ట్లు స్థానికులు తెలిపారు. పారిశుద్ధ్యం లోపించి దోమకాటుతో పిల్లలు, వృద్ధు లకు విషజ్వరాలు వస్తున్నాయని వాపోతున్నారు. శివారు ప్రాంతాలలో ఉన్న కొ న్ని డివిజన్లకు పారిశుద్ధ సిబ్బంది సక్రమంగా విధులకు రావట్లేదని అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని చెబుతున్నారు. కొన్ని ప్రాంతాలలో మందు బాబులు ఆగడాలు ఎక్కువయ్యాయని ఇటుగా రావాలంటేనే వెనుకంజ వేస్తున్నారు.

**మట్టిరోడ్లే దిక్కు..**

నగరం నడిబొడ్డున ఉన్న మృత్యుంజయ కుంట ప్రాంతంలో అనేక వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పాటు మట్టిరోడ్లే ప్రజలకు దిక్కయ్యాయి. రామకృష్ణ నగర్, తోపాటు మరికొన్ని డివిజన్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఇప్పటికీ నిర్మించలేదు ఎగుడు దిగుడుగా ఉన్న మట్టిరోడ్లపైనే వాహనాల ప్రయా ణం, వీధి దీపాలు ఉన్న అవి సక్రమంగా వెలగవు. ఇళ్ల చుట్టూ పిచ్చిముక్కలతో విషపురుగుల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు తెలిపారు. కాలనీలో పారిశు ద్ధం లోపించి దోమలతో ఏటా వర్షాకాలంలో పిల్లలకు విష జ్వరాలు రావడం పరిపాటిగా మారిందని వాపోతున్నారు. ఇక్కడ వసతులు కల్పనలో అధికారులు విఫలమయ్యారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా శివారు ప్రాంతాలలో మౌలిక వసతి అభివృద్ధి కోసం అటు అధికారులు ఇటు నాయకులు చొరవ చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**ఇప్పటికైనా మా గోడు వినండి**



మాది రామకృష్ణ నగర్ కొన్ని సంవత్సరాల తరబడి మాకు వీధిలో మురుగునీటి కాలువలు నిర్మించలేదు సక్రమంగా పారిశుద్ధ్యము చేయడం లేదు మా ఇళ్ళ చుట్టూ వర్షపు నీరు మురికి నీరు చేరి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో విపరీతమైన దోమలు బెడదతో రాత్రి వేళ నిద్ర కరువైంది. విషపురుగుల బెడద ఎక్కువగా ఉంది. చిన్నపిల్లలను ఇంటి బయటకు పంపాలంటేనే భయం వేస్తుంది. దయచేసి కార్పొరేషన్ అధికారులు మా మీద దయ ఉంచి ఇళ్ల చుట్టూ ఉన్న మురుగునీటి తోడేయండి.

**- నారాయణమ్మ, రామకృష్ణ నగర్, కడప.**

**కార్పొరేషన్ అధికారులు కళ్ళు తెరవండి.**



మా ప్రాంతంలో మురుగునీటి కాలువలు నిర్మించకపోవడంతో ఇళ్ల ముందే గుంతలు తీసి మురుగునీటిని నిలవ ఉంచుకుంటున్నాం. వీటివల్ల దోమల బెడద ఎక్కువై పెద్దలు, చిన్న పిల్లలు జ్వరాలతో బాధపడుతున్నాం. ఇళ్ల చుట్టూ కాళీ స్థలాలలో వర్షపు నీరు మురుగునీరు చేరి పందులకు ఆవాసాలుగా తయారయ్యాయి. వీటివల్ల ఎక్కువగా బాధపడుతున్నాం ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నాను.

**- టీ. రాములు, రామకృష్ణ నగర్ కడప.**

## "రంతు"ను సన్మానించిన కలవకూరి రమణ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రభుత్వము సాధనకారి రంతు ను రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం జరిగింది. ఆదివారం విజయవాడ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ భవనం నందు "రంతు" డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. డైరెక్టర్‌గ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ నాయుడు, శ్రీకాంత్, నాయబ్, నాగేంద్ర, పాపయ్య, గణేష్, ఇతర నాయకులు ఆయనను గజమాల,శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం కల్వకురి రమణ మాట్లాడుతూ సాధనకారి రంతు ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు.

## చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని వేంపల్లి రోడ్డు లోని సిమెంట్ పరిశ్రమ సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి గుడి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని సీఐ విశ్వనాథరెడ్డి తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు వేంపల్లి రోడ్డులోని ఆంజనేయ స్వామి గుడి వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి అతిగా మద్యం సేవించి ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది ఈ ఘటనలో తీవ్ర గాయాల పాలై ఆ వ్యక్తి క్రిందపడి ఉండగా చిలమకూరు గ్రామానికి చెందిన వేణు అనే వ్యక్తి గమనించి 108 వాహనం ద్వారా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆ వ్యక్తి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని సీఐ తెలియజేశారు. ఆచూకీ తెలిసినవారు 9121100530, 8179633412కు సమాచారం తెలియజేయ గలరని సీఐ కోరారు.

## ప్రొద్దుటూరు శాఖ సేవా సమితి పెద్దశెట్టిపల్లి ఆలయంలో బడి-గుడి కార్యక్రమం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెద్దశెట్టిపల్లె గ్రామంలో శ్రీ చెన్నకేశవుడు, శివుడు, ఆంజనేయస్వామి వెలసిన ఆలయంలో ఆదివారం బడి – గుడి సేవా కార్యక్రమం బడి గుడి ప్రొద్దుటూరు శాఖ సేవా సమితి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల పరిశుభ్రత, ప్రక్షాళన, మొదలగు సేవా కార్యక్రమాలు సమితి సభ్యులు నిర్వహించారు. వద్దిపర్తి వారి శిష్యురాలు మాధవి సంచాలకత్వంలో, డాక్టర్ మూలె. రామముని రెడ్డి పర్యవేక్షణలో, గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## శివాలయంలో హెూమాలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆలయ ఈ.ఓ., సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హెూమాలు అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## వర్మకళతో ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు నయం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వర్మకళతో ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు నయం చేయవచ్చునని ప్రముఖ వర్మకళా వైద్య నిపుణులు డాక్టర్ సాధిక్ బాష పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వై.యం.ఆర్ కాలనీలో నూతనంగా కేర్, క్యూర్ వర్మ కళ చికిత్స కేంద్రం నూతన ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత వర్మ కళ శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపు నందు 200 మంది రోగులకు వైద్యం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాదిక్ బాషా మాట్లాడుతూ తమ శిబిరంలో 21 థెరపీ పద్ధతుల ద్వారా వైద్యం చేయడం జరుగుతున్నదని అందులో వర్మ కళ అనేది ఎంతో ప్రాచీనమైనదని దీని ద్వారా ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు నయం చేయవచ్చునని తెలిపారు. అలాగే వర్మ కళ వృషపారం పర్యముగా తమకు రావడం చాలా సంతోషంగా ఉన్నదని తమ కుటుంబ సభ్యులు అందరూ కూడా వైద్యం నందు ప్రావీణ్యం కలవారని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది గొర్రె శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత ఆహార అలవాట్లు మార్పు వల్ల రోగములు అధికమవు తున్నాయని ఆహార సమయాలలో కూడా మార్పు వచ్చిందని అందుకు డాక్టర్ ఇచ్చు సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. మరో ముఖ్య అతిధి న్యాయవాది ఆర్.వి.శేషయ్య మాట్లాడుతూ 21 థెరపీల ద్వారా వైద్యం అందిస్తున్న డాక్టర్ సాదక్ భాషాని అభినందనలు తెలుపుతూ ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి డబ్బులు సమయం వృధా చేసుకోకుండా ఇక్కడ వైద్యం చేయించుకుని ఆరోగ్య వంతులు కావాలని వివరించారు. ఈ వైద్య శిబిరం నందు డాక్టర్ సుభాన్ భాష, ముసదిక్ బాషా, డాక్టర్ సానియా బేగం వైద్య సేవలందించగా ఈ కార్యక్రమంలో ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మన ప్రజా సేవా సంస్థ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, ఆర్నాల్డ్ జిమ్ న్యామతుల్లా ఆర్.టి.సి బాబా పాల్గొన్నారు.

## కృత్రిమ మేధతో విద్యలో నూతన ఆవిష్కరణలు

### సైన్స్ క్లబ్ అధ్యక్షులు వి.వంశీ కృష్ణ




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కృత్రిమ మేధతో విద్యలో నూతన ఆవిష్కరణలు సాధ్యమని సర్ సి.వి. రామన్ సైన్స్ క్లబ్ సైన్స్ క్లబ్ అధ్యక్షులు వి. వంశీ కృష్ణ తెలిపారు. ఆదివారం సర్ సి.వి. రామన్ సైన్స్ క్లబ్, ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వై.వి.యస్. మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రొద్దుటూరులో సైన్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చాపాడు ఎంఈఓ-2 వంశీ కృష్ణ మాట్లాడుతూ, సైన్స్ అభివృద్ధికి కృతిమ మేధ ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. క్లబ్ గౌరవాధ్యక్షులు గోపినాథ్ రెడ్డి, విజయ భాస్కర్ మాట్లాడుతూ, ఎఐ సాంకేతికత విద్యా రంగానికి మేలుచేస్తోందని వివరించారు. రవి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు కృత్రిమ మేధ సాయంతో బోధనలో సృజనాత్మక మార్పులు తీసుకురావాలని సూచించారు. మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ బోటనీ, రిసోర్స్ పర్సన్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ గామాయాప్, చాట్‌జిపిటి, విజిల్ ఏఐ" వంటి యాప్‌ల ద్వారా కృత్రిమ మేధను వినియోగించి బోధనను మరింత సులభంగా, అర్థవంతంగా చేయడం పై సమగ్ర అవగాహన కల్పించారు. సైన్స్ క్లబ్ సెక్రటరీ బి. అల్లా బకష్ మాట్లాడుతూ, సైన్స్ క్లబ్ కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో వినియోగించుకుని, ఏఐ ఫలితాలను విద్యార్థులకు అందించాలియని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులతో పాటు ఇతర సబ్జెక్టుల ఉపాధ్యాయులూ పాల్గొని బోధనలో ఎఐ వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. మొత్తం 50 మంది ఉపాధ్యాయులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మట్కా బీటర్ అరెస్ట్

### మట్కా ఆడరాదు - రూరల్ సిఐ, ఎస్సై



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు రూరల్ సర్కిల్ సీఐ ఎం. నాగభూషణ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూర్ రూరల్ ఎస్సై అరుణ్ రెడ్డి మట్కా పై ప్రత్యేక దృష్టి సారించి, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రిలియన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా టీ డెన్ అను టీ షాప్ నడుపుతున్న వడ్ల లక్ష్మీనారాయణ అను వ్యక్తి చాలా రోజులుగా టీ షాప్ ముసుగులో మట్కా నిర్వహిస్తుండగా అరెస్ట్ చేసి 8,250 రూపాయలు డబ్బు, మట్కా స్లిప్పులు మరియు అతని సెల్ ఫోన్ ను ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. మట్కా నిర్వాహకుడు వాగ్మూలం మేరకు అతని వద్ద మట్కా ఆడిన వారిని గుర్తించి, వారిని కూడా స్టేషన్‌కు పిలిపించి వారికి సీఐ గారు గట్టిగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా మట్కా వంటి అక్రమ కార్యకలాపాల దుష్ప్రభావం, కుటుంబాల ఆర్థిక నాశనం గురించి, మట్కా జూదం ఆడేవారికి చెప్పడమే కాకుండా ఇంకోసారి మట్కా ఆడుతూ పట్టుబడితే చట్టపరంగా గట్టి చర్యలు తీసుకుంటామని సీఐ నాగభూషణ్ హెచ్చరించారు.

## తప్పిపోయిన బాలుని గంటలోపే గుర్తించిన ఎర్రగుంట్ల పోలీసులు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న సోమ చరణ్ అనే విద్యార్థి తప్పి పోవడంతో తల్లి కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంటలోపే పోలీసులు గుర్తించి ఆమెకు అప్పగించారు. శభాష్ పోలీస్ అనిపించే విధంగా పోలీసులు కృషి చేయడంతో పలువురు అభినందనలు తెలియజేశారు. రెండో సచివాలయంలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న కవిత తన కుమారుడు సోమ చరణ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు రోజు మాదిరిగానే ఉదయము పాఠశాలకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో తల్లి కవిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.వెంటనే సీఐ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గంటలోపే తప్పిపోయిన విద్యార్థి సోమచరణను గుర్తించడం జరిగింది. ఆ విద్యార్థి ని తల్లి కవితకు అప్పగించి శభాష్ అనిపించారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారసులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** శ్రీశ్రీశ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి కొమ్మెర హరినాథ్ ఆహ్వానం మేరకు పోతులూరి వారసులు హాజరయ్యారు. ఆదివారం పట్టణ పరిధిలోని కడప రోడ్డులోని హనుమాన్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన గృహప్రవేశమునకు బ్రహ్మంగారి మఠం పోతులూరి వీరబ్రహ్మేంద్ర వారసులైన బ్రహ్మంగారి పూర్వ పీఠాధిపతి వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి వారి జ్యేష్ఠ పుత్రుడు శ్రీశ్రీశ్రీ వెంకటాద్రి స్వామి ధర్మపత్ని ఉమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొమ్మెర హరి నాథ్. భార్య లక్ష్మీదేవి దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు. స్వామివారి ఆశీస్సులు ఎప్పటికీ కుటుంబంపై ఉండాలని ఆశీర్వదించారు. అలాగే శ్రీ పోతులూరి వీర బ్రహ్మ వారి చరిత్రను గృహప్రవేశానికి హాజరైన వారికి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తంబిశెట్టి అమర్నాథ్, సతీమణి పద్మావతి, ఎక్స్ కౌన్సిలర్ మాధవాచారి, బిజెపి లక్ష్మయ్య, బిజెపి జిల్లా కార్యదర్శి నాయిని విజయలక్ష్మి, వెంకట్ కుల్లాయప్ప, శిరీష. అనంతమ్మ హరినారాయణ. నాగార్జున నందిని. గ్రీష్మంత్ రాజ్. గౌతమ్ రాజ్ శంకర .ప్రసాదు, చింతామణి అంజి.బరాజు తదితరులు పాల్గొన్నారు.

## అల్లుకున్న ప్రమాదం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని చెన్నారెడ్డి పల్లె దూదేకుల వీధిలో కరెంట్ పోల్ కి చెట్లు అల్లుకొని విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. ప్రమాదము పొంచి వుందని తెలిసిన విద్యుత్ అధికారులకు చలనము లేదని తెలియదంతో ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు తెలియజేశారు

## తెలుగు సూర్యుడు సి.పి. బ్రౌన్ జయంతి నేడు

**వై. వి. యు. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్.** యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సోమవారం ఉదయం 10–30 గంటలకు 'తెలుగు సూర్యుడు' సి.పి.బ్రౌన్ 227వ జయంత్యుత్సవం నిర్వహించనున్నట్లు పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజ శేఖర్, విశిష్ట అతిథులుగా,, యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.శ్రీనివాస్, సభాధ్యక్షులుగా సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పాల్గొనగా, ప్రధాన వక్త, హైదరాబాదు విశ్వవిద్యాలయం విశ్రాంత తెలుగు శాఖ ఆధ్యక్షులు ఆచార్య పరిమి రామ నరసింహం 'సి.పి.బ్రౌన్ సాహితీసేవ' అనే అంశంపై ప్రసంగం చేయనున్నట్లు, సాహితీవేత్త ఎస్.ఆర్.ప్రతాప రెడ్డికి ఆత్మీయ సత్కారం చేయనున్నట్లు తెలిపారు.

## కూటమిది ట్రబుల్ ఇంజన్ ప్రభుత్వం

**చంద్రబాబు పాలనలో సంపద ఆవిరవుతోంది**

**డా.ఎన్.తులసిరెడ్డి ధ్వజం**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వం డొక్కు ట్రబుల్ ఇంజన్ మాదిరి తయారైందని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైకాపా పాలన 2023–24 ఆర్థిక ఏడాదికి కేంద్ర గ్రాంట్ కింద రూ.34,698 కోట్లు రాష్ట్రానికి రాగా, కూటమి పాలనలో 2024–25 ఆర్థిక ఏడాదికి రూ.20,135 కోట్లు వచ్చినట్లు తెలిపారు. దాదాపు రూ.14,563 కోట్లు తగ్గినట్లు వెల్లడించారు. 2025–26 తొలి ఆరు మాసాల్లో రూ.4014 కోట్లు మాత్రమే గ్రాంట్ వచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్రంలో ఒకే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటే ప్రయోజనం కలుగుతుందని నరేంద్ర మోడీ, చంద్రబాబు పదేపదే చెబుతూ ఉంటారన్నారు. ప్రస్తుతం వారు ఏమి సమాధానం చెబుతారో అని ప్రశ్నించారు. చంద్రబాబు నైతృత్వంలోని కూటమి పాలనలో రాష్ట్ర సంపద ఆవిరి అయిపోతూ ఉందన్నారు. 2023–24 ఆర్థిక ఏదాది మూలధన వ్యయం వైకాపా పాలనలో రూ.23,589 కోట్లు కాగా, 2024–25 ఆర్థిక ఏడాదికి కూటమి పాలనలో రూ.19176 కోట్లు మాత్రమే అన్నారు. దీనిని సంపద సృష్టి లేక సంపద ఆవిరి అనాలా చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. అప్పులు చేయడంలో కూటమి ప్రభుత్వానికి ఆస్కార్ అవార్డు ఇవ్వాలని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం కేవలం 17 నెలల్లోనే రూ.2.27 లక్షల కోట్లు అప్పు చేసి ఆల్ టైమ్ రికార్డు సృష్టించిందన్నారు. తొలి ఆరు మాసాల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ. 9,322 కోట్లు చేయగా, ఆంధ్రప్రదేశ్ రూ. 6,3052 కోట్లు అప్పు చేసిందన్నారు. అలాగే విభజన చట్టం సెక్షన్ 85, సబ్ సెక్షన్ 2 ప్రకారం రాష్ట్ర విభజన జరిగిన 60 రోజుల లోపల కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయాలని, గత 11 ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఉండడం సిగ్గు చేటన్నారు. పోలవరం ప్రాజెక్టు రాజమండ్రి దగ్గర నిర్మాణం అవుతూ ఉందని, ఆ ప్రాజెక్ట్ అథారిటీ కార్యలయం హైదరాబాదు లో ఉందన్నారు. ఇంతకంటే సిగ్గుచేటు విషయం



మరోటి ఉంటుందా అని తులసిరెడ్డి ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఎక్కువ గ్రాంట్ తెప్పించాలని, మూలధన వ్యయం ఎక్కువ చేయాలని, అప్పుల కుప్ప చేయవద్దని, కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని ఏపిలో ఏర్పాటు చేయాలని, పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని ఏపికి తెప్పించి రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని తులసిరెడ్డి సూచించారు.

## వైఎస్ భారతిపై విషం చిమ్మేందుకు యత్నించడం సరికాదు

**తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం**

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, భర్త వైఎస్ జగన్మోహన్ రెడ్డిలు ముఖ్యమంత్రిలు గా ఉన్నా.. ఏనాడు రాజకీయాల్లో కనీస జోక్యం చేసుకొని మహా ఇల్లాలు, రాజకీయ ఉన్నత విలువలను పాటించే, సొంత నిధులతో పేద విద్యార్థులను, వికలాంగులను, మానసిక వికలాంగులను అక్కున చేర్చుకొని చదివిస్తూ తన వ్యక్తిత్వాన్ని చాటుకున్న మానవతావాది వైయస్ భారతమ్మ అని అటువంటి ఉన్నత వ్యక్తిత్వం గల భారతమ్మపై రాజకీయంగా విషం చిమ్మేందుకు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ది నోరా? డ్రైనేజా? అనీ వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి, బద్వేలు, కమలాపురం నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామంలోని తన స్వగృహంలో ఆదివారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ... భారతమ్మ వద్ద 400 కేజీల బంగారం ఉందంటూ,ఆమెపై కేసులు ఉన్నాయంటూ ఆదినారాయణ రెడ్డి అసందర్భ ప్రేలాపనలు చేయడం నీచ రాజకీయానికి పరాకాష్ట అని... రాజకీయ ఉన్నత విలువలు గల భారతమ్మ పై మాట్లడిన ఆది తన గౌరవ ప్రతిష్టలను దిగజార్చుకున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏనాడైనా భారతమ్మ ప్రభుత్వ కార్యకలాపాల్లో పాల్గొన్నదా? రాజకీయాల్లో జోక్యం చేసుకుందా? ఆదికి దమ్ము, ధైర్యం ఉంటే చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబం పై వ్యక్తిగతంగా విమర్శలతో, నీచ రాజకీయాలతో లబ్ది పొందాలని భావిస్తే రాజకీయాలు ఉనికి కోల్పోతావ్ అని, చరిత్ర హీనుడు కాక తప్పదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. స్త్రీలను గౌరవించడం , తాము పస్తులు ఉండి ఇతరులకు అన్నం పెట్టడం రాయలసీమ వాసుల సంస్కృతి, సాంప్రదాయమని. అలాంటి సాంప్రదాయాలను తుంగలో తొక్కి నీచ రాజకీయానికి ఆది తెర తీశాదని ఆయన మండిపడ్డారు. వైయస్ కుటుంబం లేకపోతే ఆదినారాయణ రెడ్డి కుటుంబానికి రాజకీయ మనుగడ, ఉనికి ఉందా? అని రెద్య%శీ% సూటిగా ప్రశ్నిస్తూ... ఇలాంటి విమర్శలతో చంద్రబాబు మెప్పు పొందాల



అనుకుంటే రాజకీయ సమాధి తప్పదని ఆదికి హితవు పలికారు.

## ఈ రోడ్లపై నడిచేదెలా సారూ..?

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడి పాలెం లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ పనుల్లో భాగంగా ఎర్రగుడి పాలెంలో గత రెండు సంవత్సరాల క్రితం ఉన్న రోడ్లను తవ్వి వదిలేశారు. దీంతో రోడ్లన్నీ చాలా అధ్వాన్నంగా ఉన్నాయి వృద్ధులు పిల్లలు నిత్యం ప్రమాదాల గురి అవుతున్నారు. బాగున్న రోడ్లను తవ్వేసి ఇలా పట్టించుకోకుండా ఉండటం ఏమిటని ఆ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోడ్లన్నీ గుంతల మయంగా ఉండడంతో ప్రమాదం జరుగుతున్నాయని వారు వాపోతున్నారు అంతేకాక డ్రైనేజీ కోసం తీసిన గుంతలు కూడా అలాగే వదిలేశారు పెద్దపెద్ద కంకర రాళ్లు ఉండడంతో నిత్యం ప్రమాదం జరుగుతున్నాయని వారు అంటున్నారు అనేకమార్లు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎర్రగుడి పాలెం లో పెండింగ్లో ఉన్న రోడ్లను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎర్రగుడి పాలెం లో నిత్యం ప్రమాదం జరుగుతున్నాయని అధికారులకు తెలిసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు స్పందించి ఎర్రగుడి పాలెం లో రోడ్లు వేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు





## భవన నిర్మాణానికి దాతలు సహకరించాలి





**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం లో స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన నూతన భవన నిర్మాణానికి దాతలు సహకరించాలని సంస్థ అధ్యక్షుడు మొమ్మెల రాజు విజ్ఞప్తి చేశారు. నిర్మాణ దశలో ఉన్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలం గా సామాజిక సేవలను మరింత విస్తృత పరి చేందుకు కొంత మంది సలహా సూచనల మేరకు భవన నిర్మాణం చేపట్టాన్నారు. ఇందుకు ఒక దాత స్థలం కూడా ఉచితంగా ఇచ్చారన్నారు. ఆ స్థలంలో ఇంతవరకూ దాతల సహాయ సహకారాలతో పునాదులు పూర్తయ్యాయని అలాగే విద్యుత్, తాగు నీటి మోటారు సమకూర్చామన్నారు. ఆ తర్వాత ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురు కావడంతో భవన నిర్మాణం ఆగిపోయిందన్నారు. భవన సముదాయం ఉంటే మరిన్ని విశిష్ట సేవలు అందించేందుకు వీలుంటుందన్నారు. ఈ పరిస్థితులల్లో దాతలు మరింత ఆర్థిక సాయం అందించాలని తాను కోరుకుంటున్నానన్నారు. కుటుంబ సభ్యులు,సన్నిహితులు, బంధువులు జరుపుకునే వివాహాలు, పుట్టినరోజు లాంటి శుభ కార్యాలు, సమావేశాలు సంఘాలు, అసోసియేషన్లు, యూనియన్లు ఏ కార్యక్రమాలు అయినా వాటి సందర్భంగా కూడా విరాళాలు అందజేసి భవన నిర్మాణం లో భాగస్వాములు అవ్వొచు అన్నారు. కుల, మతాలకు అతీతంగా దాతలు స్పందించి విశిష్ట మరియు విస్తృత సేవలు అందించేందుకు భవన నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహృదయం తో స్పందించాలని, వివరాలకు 9966509364 దాతలు సంప్రదించాలని ఆయన కోరారు.

సూర్య www.suryaa.com
సోమవారం 10 నవంబర్ 2025

# రక్తదానం మహోన్నత కార్యం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణంలోని ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బి.కోడూరు మండలం అనువారిపల్లె గ్రామానికి చెందిన మల్లేశ్వరి అనే గర్భిణీ మహిళకు రక్తం అత్యవసరంగా అవసరమైనది. విషయం తెలిసిన వెంటనే డీసీ గోవిందరెడ్డి యువసేన అధ్యక్షులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు చాపాటి సాయి నారాయణరెడ్డి స్పందించి మల్లేశ్వరి అనే గర్భిణీ మహిళకు అత్యవసరపరిస్థితిలో సాయి నారాయణరెడ్డి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రక్తదానం చేయుట అనేది మనిషి చేయగలిగిన అత్యున్నత సేవ అని, ప్రతి యువకుడు సమాజంలో అవసరమైనప్పుడు ఇలాంటి మానవతా సేవ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డీసీ గోవిందరెడ్డి యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సేవా కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి. రక్తదానం చేసిన సాయి నారాయణ రెడ్డికి, మల్లేశ్వరి మరియు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# కవి కోకిల దువ్వూరి రామిరెడ్డి

## రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కవిగా, రచయితగా, విమర్శకులుగా, నాటక కర్తగా ప్రసిద్ధులైన 'కవి కోకిల' దువ్వూరి రామిరెడ్డి సంప్రదాయ రీతులను మిళితం చేసి కొత్త తరానికి సాహితీ బాటలు వేసిన' రైతు కవి'అని కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి అన్నారు. స్థానిక కడప రెడ్డి సేవా సమితి సమావేశ మందిరంలో ఆదివారం'కర్షక కవి' దువ్వూరి రామిరెడ్డి 131వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం లెక్కల కొండారెడ్డి మాట్లాడుతూ దువ్వూరి వారి శైలి ప్రత్యేకమైందని,ఆయన కలకండ వంటి కమ్మని కావ్యాలు రాయడమే కాకుండా,అరబిక్ భాషల నుండి ఎన్నో గ్రంథాలను నవ్య రీతిలో ఆంధ్రీకరించిన ఘనుడని అన్నారు.ఆయనకు 1929లో విజయవాడ ఆంధ్ర మహాసభ ద్వారా' కవి కోకిల 'బిరుదు ప్రధానం చేశారని అన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ప్రసంగిస్తూ 'సింహపురి సిరి' గా పేరు తెచ్చుకున్న దువ్వూరి రామిరెడ్డి ఆధునిక సాహిత్య చరిత్రలో పరిచయం అక్కరలేని ప్రసిద్ధ కవియని తెలిపారు.ఆయన రాసిన కృషీవలుడు అద్భుతమైన కావ్యమని, అందులో వ్యవసాయదారుల జీవితాన్ని కళ్ళకు కట్టినట్టు ఆవిష్కరించారని వివరించారు. 'మధుర కవి 'డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ రామిరెడ్డి కావ్యాలన్నీ భావ కవిత్వ మార్గంలో పయనిస్తూ స్వభావికమైన వర్ణనలతో అలరిస్తుంటాయని, ఆయన పానశాల తాత్విక నేపథ్యంతో గొప్పగా రాయబడిందన్నారు. నాగూరు రవీంద్రనాథరెడ్డి మాట్లాడుతూ చిత్రనళీయం సినిమాకు కథ రాసి,దర్శకత్వం వహించిన మొట్టమొదటి తెలుగు కవి దువ్వూరి అన్నారు. రెడ్డి సేవా సమితి కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టిన దువ్వూరి రామిరెడ్డి సాహిత్యరంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవన్నారు. రెడ్డి సేవా సమితి వసతి గృహ విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఆప్ బలోపేతానికి కృషి చేయండి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఆమ్‌ఆద్మీపార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా కోరారు. ఆదివారం జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, సహాయ కన్వీనర్ దాదాపీర్ ల సమక్షంలో పలువురు యువత ఆప్ లోకి చేరారు. వీరిని సాదరంగా ఆహ్వానం పలికి టోపి ని ధరించారు. ఆప్ చేస్తున్న ప్రజా ఉద్యమాలు, ప్రజా సేవలపై ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆ యువత అభిప్రాయాన్ని వెల్లడించారు. నిరంతరం ప్రజలకు మద్దతుగా నిలిచి, వీరి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆప్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, బలోపేతానికి కృషి చేస్తామన్నారు. బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# అజ్జుగుట్టు మురళీనాథ్ రెడ్డి సేవలు ప్రశంసనీయం

## ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి సన్మానం




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అజ్జుగుట్టు మురళీనాథ్ రెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. రాజీవ్‌నగర్ కాలనీ మోడల్ స్కూల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు అజ్జుగుట్టు మురళీనాథ్ రెడ్డి తమ 41 సంవత్సరాల సుదీర్ఘ, విశిష్ట ఉపాధ్యాయ వృత్తి జీవితం నుండి పదవీ విరమణ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవం కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయ వృత్తిలో మురళీనాథ్ రెడ్డి దాదాపు 41 సంవత్సరాలు ఉపాధ్యాయ రంగంలో అంకితభావంతో పనిచేసి, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారు. తన వృత్తిలో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్సీ శ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మురళీనాథ్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించి, ఆయన చేసిన సేవలు, అందించిన విజ్ఞానం ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమాజానికి వెన్నెముక అని, మురళీనాథ్ రెడ్డి వంటి ఉపాధ్యాయుల సేవలు నిజంగా అభినందనీయమని తెలిపారు.మురళీనాథ్ రెడ్డి గారి వంటి ఆదర్శ ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఎంతో అవసరం. ఉపాధ్యాయ వృత్తికి వారు చేసిన కృషి మరువలేనిది,పదవీ విరమణ అనంతరం కూడా సమాజానికి ఆయన అనుభవం ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల జడ్పిటిసి మా రెడ్డి లతా రెడ్డి ఉపాధ్యాయులు బాబు నాగేంద్ర మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చింతపుత్తాయిపల్లి చిత్ర కళాకారులకు సన్మానం





Kalaratna Dr. Gollaן
BFA , MCJ.
9440719659





Gollapalli Manjula Rani , B
9490548211



కాశి నాయన. మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా , విజయవాడ పట్టణంలోని మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రపంచ చిత్ర కళ ప్రదర్శనలో భాగంగా, మన పల్లె జీవన సంస్కృతిని బద్వేల్ నివాసి చింతపుత్తాయిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గొల్లపల్లి జయన్న వారి సతీమణి మంజుల రాణి, మరియు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన 70 మంది కళాకారులతో కళ్లకు కనపడేటట్లు చిత్రాలు వేసి మ్యూజియంలో ఉంచగా, అందులో కళా రత్న డాక్టర్ గొల్లపల్లి జయన్న వారి సతీమణి గొల్లపల్లి మంజులరాణి చిత్రీకరించిన చిత్రాలను అభిమానులందరూ మెచ్చుకొని, రాష్ట్ర గిల్టు ఆర్టిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో చిత్ర కళాకారు లైన, జయన్న దంపతులను శాలువా, పూలమాల మెమెంటో లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో చిత్రకళా ప్రదర్శన అధ్యక్షులు, మరియు కన్వీనర్లు, గౌరవ పెద్దలు, బి ఎ రెడ్డి, పి .రమేష్, మరియు సీనియర్ చిత్రకారిని పద్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టించడం అంటే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడమా..?

## వైసీపీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి





చెన్నూరు మేజర్‌న్యూస్ : సంపద సృష్టించడం అంటే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడమా అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ ప్రశ్నించారు.ఆదివారం మండలంలోని శివాలపల్లిలో సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,వైస్ ఎంపిపి అర్ ఎస్ అర్ చిన్నా,అలాగే ఉప్పరపల్లి ఎంపిటిసి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ,రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వైద్య,విద్యా రంగాలను ప్రైవేట్ పరం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను అప్పగించేందుకు ప్రయత్నిస్తోందని తీవ్రంగా విమర్శించారు.తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక సంపద సృష్టించడం పోయి ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీ పరం చేసి ప్రజలకు ద్రోహం చేస్తున్నారన్నారు.మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే పేద,మధ్యతరగతి విద్యార్థులు నష్టపోతారన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి దాదాపు 4 వేల కోట్లతో కాలేజీలు పూర్తిచేసే ప్రజలకు అంకితం చేస్తే చంద్రబాబు మాత్రం ప్రైవేటీకరణ పేరుతో వాటిని అమ్ముతున్నారన్నారు.భవిష్యత్ తరాల కోసం ప్రైవేటీకరణకు వైసీపీ ప్రభుత్వం వ్యతిరేకమన్నారు.ప్రజలందరూ సంతకాలు చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ప్రైవేటికరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ఈసి సభ్యులు మాసిమా బాబు,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,మాజీ సర్పంచ్ శివయ్య యాదవ్,వైస్ ఎంపీపీ ఆర్ఎస్ ఆర్ చిన్నా,సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,వైసిపి నాయకులు ఆర్ సి కొండారెడ్డి,ఎంపిటిసి నిరంజన్ రెడ్డి,టి.ఎన్ చంద్ర రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,మండల యువజన విభాగం అధ్యక్షులు పి.నిత్యపూజయ్య,ప్రచార కమిటీ అధ్యక్షులు దేవగుడి భాస్కర్ రెడ్డి,రమణయ్య,స్థానిక వైసీపీ నాయకులు కొండయ్య, సురేష్, నరసింహారావు,శివ,జయరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సంస్కృతిక నృత్య కార్యక్రమాలు



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప: కడప శిల్పారామం సాంస్కృతి కళావేదికపై మిస్పా వారి సహకారంతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కడప నగరానికి చెందిన సర్వేశ్వర డాన్స్ అకాడమీ బృందం చే పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. "వరాలు నవరాలు", "చికిరి చికిరి", "జారిందమ్మ జారిందామా" వంటి పాటల నృత్యాలతో చిన్నారులు అద్భుతంగా ప్రదర్శన ఇచ్చి అందరినీ మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమం శిల్పారామం యాజమాన్యం పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించబడింది.

## రంతుకు ఘన సన్మానం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ఏపీ ప్రభుత్వము సాధనకారి రంతును రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం జరిగింది. ఆదివారం విజయవాడ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ భవనం నందు "రంతు" డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. డైరెక్టర్ గ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కలసపాడు మండలం కలసపాడు టీడీపీ నాయకులు బుస్కె శ్రావణ్ కుమార్ రెడ్డి , బిజీ వేముల రోసి రెడ్డి శంఖవరం మాజీ సర్పంచ్ పట్టాభి రెడ్డి కలసపాడు టిడిపి అధ్యక్షుడు వెంకట రామి రెడ్డి డీలర్ దాదా హయత్ మరియు కలసపాడు మండల టీడీపీ నాయకులు యువకులు ఆయనను గజమాల మరియు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

## జగన్ గేమ్ చేంజర్.. చంద్రబాబు నేమ్ చేంజర్

### ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణలో మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

**కడప టౌన్ ,మేజర్ న్యూస్:** నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం నివాస కార్యాలయం నందు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం పోస్టర్ను మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాష , ఇన్చార్జ్ మేయర్ ముంతాజ్ బేగం లు ఆదివారం ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా అంజాద్ బాషా మాట్లాడుతూ జగన్ గేమ్ చేంజర్.. చంద్రబాబు నేమ్ చేంజర్.. అన్నారు. జగనన్న కాలనీలను ఎన్టీఆర్ కాలనీలగా పేరు మార్చారని చెప్పారు.జగన్ హయాంలో అమలు చేసిన పథకాలకు పేర్లు మార్చి చంద్రబాబు విజన్ ఉన్న నేత కాదని నేమ్ చేంజర్ అని నిరూపించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు కాలంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోంది.. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒకేసారి 17మెడికల్ కాలేజీలు తీసుకురావడం ఒక చరిత్ర.. వైఎస్ హయాంలో అయిదు మెడికల్ కాలేజీలు తెచ్చారు.. కానీ బాబు ఒక్క మెడికల్ కాలేజీ అయినా తీసుకొచ్చారా. మల్టీ స్పెషలిటీ వైద్యశాలలు లేక పేద కుటుంబాలు ఏన్నో ఇబ్బందులు పడ్డారు.. సంపన్నులకు ఎలా దోచి పెట్టాలనే తపన చంద్రబాబుది.. పర్యాటక రంగాన్ని సైతం ప్రయివేట్ పరం చేస్తున్నారు. అనామక సంస్థలకు ఒక ఎకరా భూమి రూపాయికి దోచి పెడుతున్నారు..వైద్య కళాశాలలను ప్రయివేట్ పరం చేస్తే పేదలకు మెరుగైన వైద్యం సాధ్యమా.. వైద్యాన్ని సైతం వ్యాపారంగా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది.. కోటి సంతకాల సేకరణను మహా ఉద్యమంగా చేపట్టాం..ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతను రాష్ట్రపతి, గవర్నర్ లకు విన్నవిస్తాం..కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాకా సురేష్, కార్పొరేటర్లు బసవరాజు, కె. బాబు,మహమ్మద్ షఫీ, అజ్మతుల్లా, అలీ అక్బర్, షంషీర్, జమాల్ వలి, జోన్ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, బీహెచ్ ఇలియాస్, ఐస్ క్రీమ్ రవి, నాగ మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్,జిల్లా మహిళా అధ్యక్షురాలు టి పి వెంకట్ సుబ్బమ్మ, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గురు సాయి దత్త, కో ఆప్షన్ సభ్యురాలు మరియలు, నగర యువజన విభాగం అధ్యక్షుడు గుంటి నాగేంద్ర, నగర్ ఐటీ విభాగం అధ్యక్షుడు నందలూరు ఫయాజ్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచుపాటి బాబు, నగర వైఎస్సార్టీయుసి అధ్యక్షులు నాగరాజు, నగర ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ అజగార్ అలీ, ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షుడు తౌహీద్ పాల్గొన్నారు.



## గృహప్రవేశంలో పాల్గొన్న పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని డిసిసిబి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి గారి నూతన గృహప్రవేశంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ శుభకార్యానికి హాజరైన మారెడ్డి లతా రెడ్డి గారు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి గారికి మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కోటి సంతకాల సేకరణకు అపూర్వ స్పందన

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆజాద్ నగర్, హెూంగార్డ్ కాలనీ, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా సంతకాల సేకరణ నిర్వహించారు. ప్రజలు పెద్దఎత్తున స్పందించడంతో కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పుల్లూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాజీ ఉపసర్పంచ్ రామయ్య, పవన్, గుర్రప్ప పాల్గొన్నారు.

## మొహమ్మద్ ఇక్బాల్ జయంతి వేడుకలు

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల కేంద్రమైన బస్టాండులో ఆదివారం ప్రసిద్ధ కవి, తత్వవేత్త అల్లామా మొహమ్మద్ ఇక్బాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. "సారే జహాసే అచ్చా హిందుస్థాన్ హమారా" అనే దేశభక్తి గీతాన్ని ప్రపంచానికి అందించిన ఈ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అల్లామా ఇక్బాల్ జీవిత విశేషాలను ఆయన వివరించారు. ఆయన కవిత్వం ద్వారా జాతి ఏకత్వం, సౌభ్రాతృత్వం, దేశభక్తి విలువలను ప్రతిపాదించారని, నేటి యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.వార్డు మెంబర్ మీసాల వెంకటకృష్ణ, రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, ట్రూప్ మేనేజర్ కే. యోసఫ్, డ్రామా ఆర్టిస్ట్ ఎం. సుధాకర్, టి. రమణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రాష్ట్రాన్ని అమ్మకానికి పెట్టారు

### వైసీపీ మున్సిపల్ ఇన్‌ఛార్జి మనోహర్ రెడ్డి, పురపాలక చైర్మన్ వరప్రసాద్ ధ్వజం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అమ్మకానికి పెట్టారని వైఎస్ఆర్సిపి మున్సిపల్ ఇన్‌ఛార్జి మనోహర్ రెడ్డి, పురపాలక చైర్మన్ వరప్రసాద్ ధ్వజమెత్తారు. ఈ నెల 12న ప్రజా ఉద్యమం ర్యాలీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా భాకరాపురంలోని జగన్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజలు ఉద్యమం లా చేస్తున్నారన్నారు. ఉద్యమంలో భాగంగా ఈనెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారన్నారు అందులో భాగంగా పులివెందుల పట్టణంలో ఈనెల 12న ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఈ ర్యాలీకి నియోజకవర్గం లోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం దుర్మార్గమన్నారు ప్రజలకు ఉపయోగపడిన ఆస్తులను తమ అనుచరులకు దోచిపెడుతున్నారన్నారు పేదలకు న్యాయమైన విద్య వైద్య సేవలు అందించాలని వైస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే వాటిని ప్రైవేటీకరణకు అప్పగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను అమ్ముతుంటే వాటిని అరికట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ చిన్నప్ప హాల్ గంగాధర్ రెడ్డి పార్నపల్లి కిషోర్ రసూల్ అంబక పల్లెబాబు చంద్రమౌళి నాని మహేంద్ర వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య విద్య ప్రైవేటీకరణ సిగ్గుచేటు

### కోటి సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం తెచ్చిన పిపిపి విధానాన్ని రద్దు చేయాలని పెండ్లిమర్రి కారపు రెడ్డి పల్లె గ్రామాలలో వైసిపి జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని పెండ్లిమర్రి లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం తెచ్చిన ఈ విధానం వల్ల వైద్య విద్య, ఉచిత వైద్యం సామాన్యులకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. గత వైఎస్ఆర్సీపి ప్రభుత్వం వీటికి ప్రాధాన్యత కల్పిస్తూ.. నాణ్యమైన, ఉన్నత మైన లక్ష్యాలకు అణుగుణంగా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, వీటిని ప్రైవేట్ పరం చేయాలన్న నిర్ణయం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఆ విధానాన్ని ఉప సంహరించు కోవాలని, ప్రభుత్వ ఆధినంలోనే వీటి నిర్వహణ కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, మండల వైసిపి కన్వీనర్ గొందిపల్లి రమణారెడ్డి, పెండ్లిమర్రి మాజీ సర్పంచ్ రఘునాథ రెడ్డి రెడ్డి, పరిశీలకుడు ఎన్టీఆర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వాసు రెడ్డి, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి సర్పంచ్ నాగమల్లారెడ్డిమాజీ సర్పంచ్ సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు తనఖీ..

- రికార్డులను సక్రమంగా ఉంచాలి - మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరులోని పోలీస్ స్టేషన్ ను మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తనిఖీ చేశారు. ఆదివారం దువ్వూరు పోలీస్ స్టేషన్ నందు గత మూడు సంవత్సరాల రికార్డులను ఆయన పరిశీలించారు. ఎస్ ఐ వినోద్ కుమార్, పిఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, ఏఎస్ఐ సుబ్బయ్య, పోలీసు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, తప్పులు లేకుండా రికార్డులను రాయాలని, కేసులు పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డుల గది, ఎస్సై గది, ఖైదీల గది, కంప్యూటర్ గది, స్టేషన్ పరిసరాలను పరిశీలించి వారికి సూచనలు చేశారు. ముందుగా డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ కు ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బందితో పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.శివ శంకర్ యాదవ్, ఎస్ ఐ వినోద్ కుమార్, పి.ఎస్.ఐ జగదీశ్వర్ రెడ్డి , ఏఎస్ఐ సుబ్బయ్య, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబవరం చెరువు నుంచి కాలువలకు నీరు

## చంద్రబాబు పాలనలోనే రైతు బాగుపాటు - నీరు వదిలిన - పుత్తా నరసింహారెడ్డి



**00** మండల పరిధిలోని అంబవరం చెరువు నుంచి కాలువలకు ఆదివారం నీరు వదిలిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, ఈ సందర్భంగా పుత్తా మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు, అంబవరం చెరువు నుంచి కాలువలకు నీరు వదిలినందున 250 ఎకరాలకు పైగా భూములకు నీరు అందుతుందని, రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు, రైతులకు మేలు జరిగే కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతోందని, ఇది నిజంగా రైతుల ప్రభుత్వం అని పేర్కొన్నారు, వల్లూరు మండల పరిధిలోని చెరువులు పుష్కలంగా నిండిపోవడంతో రైతులకు పంటల సాగుకు మంచి అవకాశం దక్కిందన్నారు, రైతులకు మేలు జరిగేది చంద్రబాబు పరిపాలనలోనే, రైతులకు అన్ని విధాలుగా మద్దతు ఇచ్చే నాయకుడు చంద్రబాబు అన్నారు, కాలువలకు నీరు వదిలిన అనంతరం రైతులు పుత్తా నరసింహారెడ్డికి ఘనంగా సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో డిఇ జగదీశ్వర్ రెడ్డి, ఏఈ గణేష్ కుమార్, మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ ఫైర్ ఆఫీసర్ నీటి సంఘం అధ్యక్షులు నల్లమాచు శివారెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, పుత్తా చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, సుధా మదన్మోహన్ రెడ్డి, శివారెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, చిట్టిబాబు, సురేష్, రాజేష్, చిలుమూరు వెంకటసుబ్బారెడ్డి, పుల్లారెడ్డిపేట శివారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, చల్ల సునీల్ కుమార్ రెడ్డి, ఆకుల వెంకటసుబ్బయ్య, డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, రామ మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఓబులేష్ యాదవ్, అంబవరం రమణ, మునీంద్ర, సురేంద్ర నాయుడు, వెంకట సుబ్బారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వీఆర్వో పోతులూరయ్య, పంచాయతీ కార్యదర్శి వినూత్నాదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు..

# వైభవంగా వనభోజన మహోత్సవం

## ఆకట్టుకున్న మహిళల కోలాటం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని చెరువు కట్టపై వెలసినశ్రీ శ్రీ శ్రీ భైరవ స్వామి దేవస్థానము సన్నిధానంలో ఆదివారం వనభోజన మహోత్సవ కార్యక్రమము అంగరంగ వైభవంగా జరిగినది. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి శ్రీకృష్ణదేవరాయల చిత్రపటం తో ఊరేగింపుగా, కోలాటాల తో, భక్తిశ్రద్ధలతో ప్రజలు పాల్గొని చెరువుకట్ట వరకు ఊరేగింపుగా వెళ్లారు.చెరువు కట్టపై వెలిచిన దైవ సన్నిధిలో భారీగా మహిళలు పాల్గొని గంగమ్మకు పూజలు చేసి దీపాలు వెలిగించారు. అక్కడకు వచ్చిన భక్తులకు భోజనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అక్కడికి చేరుకున్న భక్తులు దేవుడిని దర్శనం చేసుకుని భోజనాలు స్వీకరించి కోలాటాన్ని ఆసక్తిగా తిలకించారు.వనభోజన మహోత్సవానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి పెద్దలకు కమిటీ వారు సన్మానించడం జరిగింది.

# ఆదినారాయణ రెడ్డి గతం మర్చిపోకు

## వైయస్ కుటుంబం లేకపోతే నువ్వు ఏ స్థాయిలో ఉండేవారు

## మీడియాతో వైఎస్సార్ సీపీ నాయకులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి గతం మర్చిపోకు అని , అసలు వైఎస్ కుటుంబం లేకపోతే నువ్వు నీ కుటుంబం ఏ స్థాయిలో ఉండేవారో తెలుసుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకులు మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ చిన్నప్ప, నూర్బాషా సంఘ అధ్యక్షుడు రసూల్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధరరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, లింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబు, కౌన్సిలర్లు రాజశేఖరరెడ్డి, ఖాదర్బాషా. వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రమౌళి, సంపత్, విష్ణు, రామాంజులరెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక జగన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆదినారాయణరెడ్డి గతంలో జమ్మలమడుగు ప్రాంతంలో టీడీపీ పై పోటీచేయడానికి ఎవరూ లేకపోతే పులివెందుల నుండి మైకేల్ బాబు జమ్మలమడుగులో పోటీచేసిన విషయం మర్చిపోయావా అని ప్రశ్నించారు. తరువాత జరిగిన ప్రతి ఎన్నికలలో వైఎస్ కుటుంబం ఆశిస్సులతో మీకుటుంబం పోటీచేసిన విషయం వాస్తం కాదా అన్నారు. ప్రతి ఎన్నికలలోను పులివెందులనుండి వైఎస్ కుటుంబ అభిమానులు, కార్యకర్తలు జమ్మలమడుగుకు వచ్చి వారి అండదండలతో మీరు గెలిచిన విషయం జిల్లా ప్రజలందరికి తెలిసిన విషయమేనన్నారు. కేవలం చంద్రబాబు మెప్పుకోసం ఆదినారాయణరెడ్డి వైఎస్ కుటుంబంపై అవాకులు చవాకులు మాట్లాడటం నీచమైన రాజకీయమన్నారు. పులివెందులలో గడిచిన జెడ్పీటీసీ ఎన్నికలలో సాక్షాత్తు డీఐజీ, ఇతర పోలీసు అధికారులను అడ్డంపెట్టుకొని దౌర్జన్యంగా దొంగ ఓట్లతో గెలిచిన గెలుపును రాయలసీమ బాషలో ఏమంటారో ఆదినారాయణరెడ్డికే తెలుసన్నారు. సాధారణ ఉద్యోగిగా ఉన్న నువ్వు రాజకీయంగా ఈ రోజు ఈ స్థాయి కి రావడం వెనుక ఉన్న కారణం ఏమిటి నువ్వు ఎదగడానికి వైఎస్ కుటుంబం చేసిన సాయాన్ని అవిసె గింజ అంత సాయం అని ఎద్దేవా చేయడం నీ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. నువ్వు కాదు కదా సాక్షాత్తు చంద్రబాబు పర్యవేక్షణ చేసిన ఈ సారి పులివెందుల స్థానిక సంస్థ ఎన్నికల్లో జగన్ ప్రభంజనాన్ని ఎవ్వరు ఆపలేరన్నారు. నీ దిక్కుమాలిన స్ట్రాటజీలను ప్రజలే పటాపంచలు చేసి మీకు గుణపాఠం చెబుతారన్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే జెడ్పీ ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచామని దేవుని మీద ప్రమాణం చేయగలవా అని సవాలు విసిరారు. వైఎస్ కుటుంబం చుట్టూ పదవుల కోసం ఎమెల్యే సీటు కోసం ఎన్నిసార్లు ప్రదిక్షణలు చేశావో గుర్తు లేదా అని ప్రశ్నించారు.

# ఘనంగా ప్రపంచ సండే స్కూల్ డే

కమలాపురం సిఎస్ఐ చర్చ్‌లో సందడి
విద్యార్థుల ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది
రెవరెండ్ జీవన్ బాబు ఆధ్వర్యంలో విశేషంగా సండే స్కూల్ వేడుకలు



**కమలాపురం, మేజర్‌న్యూస్:** సిఎస్ఐ టౌన్ చర్చి పరిధిలో ప్రపంచ సండే స్కూల్ డేను ఆదివారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం రెవరెండ్ జీవన్ బాబు ఆధ్వర్యంలో సజావుగా జరిగింది, విద్యార్థులు, టీచర్లు కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది, ఇందులో బైబిల్‌లో పేర్కొన్న దేవుడు చెప్పిన పది ఆజ్ఞలు, అలాగే దేవుడు సృష్టించిన ప్రపంచ సృష్టి ప్రక్రియ, మొదట పగలు, రాత్రి, ఆ తర్వాత ఒక్కొక్కటిగా ఆకాశం, భూమి, ఆ తర్వాత సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, జీవరాశులు ఇలా ఆరు రోజులపాటు సృష్టి చేసి ఏడవ రోజు విశ్రాంతి తీసుకున్న దృశ్యాలను ఆకర్షణీయంగా ప్రదర్శించారు, అలాగే భూమిపై బెత్లహేములో పశువుల పాకనందు యేసు జన్మించిన విధానం, ఆ తర్వాత గొల్లలు వచ్చుట, యూదులు ఉన్నట్టుగా బైబిల్‌లో పేర్కొన్న సన్నివేశాలను కూడా విద్యార్థులు సృజనాత్మకంగా ప్రదర్శించారు, ఈ ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన సందర్శకులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు, చిన్నారులు చూపించిన ఆత్మీయత, భక్తి, సృజనాత్మకత చర్చిలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పుంజుకొచ్చేలా చేసింది, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈనెల 10వతేదీన డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారుల సమస్యలను ఆయా ప్రాంతాల్లో సాంకేతిక అంశాలను పరిగణలోనికి తీసుకుని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800425 155333కు కాల్ చేయడం లేదావాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

## ఉద్యోగుల సమస్యలు పట్టని ప్రభుత్వం

### ఎస్టీయూఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి




**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టడం లేదని ఎస్టీయూఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో ఎస్టీయూఏపీ 79వ వార్షిక కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు ఇలియాస్ బాష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ఎస్టీయూఏపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లు రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు లబ్ది చేకూరుస్తామని గత ప్రభుత్వ ఆర్థిక గాయాలు మాన్పుతామని హామీలు ఇచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చి 16 నెలలైన 12వ పిఆర్సి కమీషన్ వేయకుండా మధ్యంతర భృతి ప్రకటించకుండా సంపాదిత సెలవులు, పెన్షన్ ప్రయోజనాలు, హాఫ్ పే లీవులకు వేతనం చెల్లింపు, మెడికల్ రీయింబర్స్ మెంట్ బకాయిలు వెరసి మొత్తం రూ.30 వేల కోట్లు చెల్లింపుకు రోడ్ మ్యాప్ ప్రకటించలేదన్నారు. హెల్త్ కార్డులకు క్యాస్ లెస్ ట్రీట్మెంట్ అందడం లేదని, దీనిపై ఎలాంటి చర్యలు ప్రభుత్వం వైపు నుంచి లేవన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక ఆశాంతిలో ఉన్నారని, 12వ పిఆర్సి విషయం అమలు కాక ఇప్పటికీ ఏడేళ్లేందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర మాట్లాడుతూ సెంట్రల్ కిచెన్ పేరుతో గ్రామాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న ఏజెన్సీల పొట్ట కొట్ట వద్దని, వీరి జీవనోపాధికీ తీవ్ర విఘాతం కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సురేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## వారసత్వ సంపదను కాపాడుకుందాం

### ఇంటాక్ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే అత్యంత విలువైన వారసత్వ సంపద భారతదేశంలో ఉందని, అలాంటి సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని భారత జాతీయ కళా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం కడప నగరంలోని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటాక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారసత్వ సంపద పై రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చారిత్రక కట్టడాలు, పురాతన మందిరాలు, ప్రకృతి సంపదపై విద్యార్థులకు అవగాహన అవసరం అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంటాక్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్, కడప చాప్టర్ కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ కడప వేదికగా రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించడం ఇంటాక్ చరిత్రలో ఒక మైలు రాయి అన్నారు. ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులను ఆయన అభినందించారు. ఇంటాక్ అనంతపురం చాప్టర్ కన్వీనర్ రామ్ కుమార్ మాట్లాడుతూ రాయలసీమకు ఎంతో చారిత్రక వైభవం ఉందన్నారు. ఈ విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎస్ కె ఆర్ అండ్ ఎస్ కె ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీంబాషా మాట్లాడుతూ చరిత్ర, సంస్కృతిపై అవగాహన పెంచుకోవడం ద్వారా విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటాక్ సభ్యులు గునిశెట్టి శ్రీనివాసులు, ఓ.వెంకటేశ్వర రెడ్డి, బోగాలకొండారెడ్డి, రాఘవేంద్ర వర్మ, అనంతబోట్ల వెంకటసుబ్బయ్య, డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, ఆదూరి శివశంకర్ రెడ్డి, గంగాధర్, అనురాధ, ఐవీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కోటిరెడ్డి ఉమెన్స్ కాలేజీ లెక్చరర్లు పి.వెంకటసుబ్బారెడ్డి,పి.నాగవేణి క్విజ్ మాస్టర్లుగా వ్యవహరించారు.

**విజేతలు వీరే..-** రాష్ట్ర స్థాయి హెరిటేజ్ క్విజ్ పోటీలో అనంతపురం జిల్లా విద్యార్థులు రోటరీ స్కూల్...జి. భరత్ రాత్తూరు, వై.మిథున్ కుమార్ ప్రథమ స్థానంలో, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో విచ్చేసిన వీరిని నేషనల్ క్విజ్ కాంపిటీషన్లో పార్టిసిపేట్ అవకాశం లభించింది.

# ‘అక్షరాన్ని ఆయుధంగా మలచిన సుబ్బరాయకవి’

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నేటి సామాజిక అంశాలనే ప్రధాన వస్తువుగా తీసుకొని, ప్రతి అక్షరాన్ని ఆయుధంగా చేసి విద్వాన్ ఎస్ సుబ్బరాయ కవి ‘ఇసుకలో దిద్దిన అ... ఆ...లు అనే పేరుతో కవితా సంపుటిని తీసుకురావడం సాహిత్య లోకానికి శుభ పరిణామని మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో విద్వాన్ ఎస్ సుబ్బరాయుడు కవిత్వీకరించిన ఇసుకలో దిద్దిన అ.. ఆ..లు అనే కవిత సంపుటిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య మూల మాట్లాడుతూ ఈనాటి సమాజంలో తన ఎదుటనే జరుగుతున్న అస్తవ్యస్త పరిస్థితులను కళ్ళారా చూసిన సుబ్బరాయుడు వాటిని తనదైన శైలిలో కవితలుగా రూపకల్పన చేశారని విద్య,వైద్యం,కులమతాలు, అవినీతి, స్త్రీలపై అఘాయిత్యాలు, ఆత్మహత్యలు, రైతుల వ్యథలు తదితర ఎన్నో అంశాలపై చక్కని కవిత్వం రాసిన సుబ్బరాయుడు అభినందనీయుడన్నారు. సభాధ్యక్షులు ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర రెడ్డి ప్రసంగిస్తూ వాక్య నిర్మాణంలో లయను సాధించడం కోసం సుబ్బరాయుడు చేసిన భాషా ప్రయోగాలు సుందరంగా ఆకట్టుకుంటాయని, గొంతెత్తి గానం చేస్తే మధురంగా ఉంటాయని, సమాజానికి మంచిని అందించడానికి కలం పట్టిన సుబ్బరాయకవి ప్రశంసనీయుడన్నారు. డాక్టర్ చింతకుంట శివారెడ్డి పుస్తకాన్ని సమీక్ష చేస్తూ సుబ్బరాయ కవి రాసిన కవితలు చదువుతుంటే పాఠకుడికి ఏదో తెలియని అనుభూతి, ఆప్యాయత, ఆత్మీయత,చిన్ననాటి జ్ఞాపకాలు, అన్నిటిని మించి పల్లెటూరి మట్టిదనం కనపడుతుందని చెప్పి ఆమూలాగ్రం పుస్తకాన్ని సమీక్షించారు. విశిష్ట అతిథి లయన్ కె చిన్నపరెడ్డి మాట్లాడుతూ సుబ్బరాయుడు రాసిన కవితలు చదువుతుంటే నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయన్నారు. మరో విశిష్ట అతిథి మొగిలిచెండు సురేష్ ప్రసంగిస్తూ కవి తనకు ఎదురుపడిన సామాజిక అంశాలను తమదైన పద్ధతిలో




కవిత్వీకరించారన్నారు. గౌరవ అతిథులు వెంకటరెడ్డి , జి వెంకటేష్ మాట్లాడుతూ సుబ్బరాయుడు తన కవిత్వంలో ఎన్నో తాత్వికాంశాలను చేర్చారని, ఆనందమయ జీవితానికి మరెన్నో ఉదాహరణలు ఇచ్చారన్నారు. ఆత్మీయ అతిథులు కే దేవదానం,ఎస్ కృష్ణయ్య, కందిమల్ల రాజారెడ్డి తమ ప్రసంగాలలో లో తమకు ఆయనతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ సుబ్బరాయుడు విద్యార్థులతో మమేకమై తెలుగు పండితులుగా తన ఉద్యోగానికి వన్నెతెచ్చిన వ్యక్తి అని,ఎంతోమంది విద్యార్థులను ఆణిముత్యాలుగా తీర్చిదిద్దాడని, చిన్నప్పటినుండి కవితలు రాస్తూ ఉండేవాడని, ఈరోజు కవిగా ఆయన సాహిత్య రంగానికి పరిచయం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా రచయితల సంఘం వారు సుబ్బరాయ కవి ని ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎస్ గుర్రప్ప, ఎస్ ఈశ్వరయ్య,ఎస్ సుబ్రహ్మణ్యం, భారతి తదితర కుటుంబ సభ్యులు, బంధువులు శిష్యులు సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

## పెద్దశెట్టిపల్లెలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయమును శుభ్రం చేసిన భక్తులు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ ప్రొద్దుటూరు శిష్య బృందం ప్రొద్దుటూరు గుడి -బడి ఆధ్వర్యంలో పెద్దశెట్టిపల్లె చెన్నకేశవ స్వామి దేవాలయంను శుభ్రం చేశారు. ఆదివారం ప్రొద్దుటూరు మండలం లోని పెద్ద శెట్టి పల్లె గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయము ను గుడి-బడి ద్వారా పద్మాకర్ ప్రొద్దుటూరు శిష్య బృందం వారు శుభ్రం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు సుధాకర్ రెడ్డి, భయపు రెడ్డి పార్వతమ్మ, గోన వెంకట సుబ్బారెడ్డి,కందుల వాసంతి రెడ్డి ల పర్యవేక్షణలో దేవాలయమును పరిశుభ్రంగా చేసినందుకు గుడి బడి సభ్యులందరికీ పెద్ద శెట్టిపల్లి గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తి ప్రపత్తులతో నగరేశ్వర స్వామి రుద్రాభిషేకం, పార్వతీ మాత కుంకుమార్చన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక యర్రగుంట్ల రోడ్డు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం అమ్మవారిశాల తోటలో కార్తీక మాస సందర్భంగా ఆదివారం జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య మహాసంస్థానాధీశులు విద్యారణ్య భారతి స్వామీజీ అమృత హస్తములచే గోపూజ, నాగులకు పూజ, అశ్వర్థ నారాయణ వృక్షానికి పూజ, తదుపరి ఆకాశదీపం పూజ, తులసి బృందావనం పూజ, మహాగణాదిపతి పూజ, నవగ్రహ మండప పూజ, శ్రీ పార్వతీ పరమేశ్వరుల కలశ స్థాపన, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 102 మంది సుహాసినులచే రుద్రాభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెంకొండు ప్రతాప్, కోశాధికారి జాలాది పరమేష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించిన సొసైటీ గౌరవ ఆధ్యక్షులు బోలా నారాయణ



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేలు పెద్ద చెరువు నిండి అలుగు పారుచున్నందున నాగుల చవితి సందర్భంగా ఆదివారం కోఆపరేటివ్ సొసైటీ మత్స్యకారులు అందరూ గంగాభవానికి గంగమ్మ పూజ చేసి గాజులు,పసుపు,కుంకుమ ప్రసాదము సమర్పించారు.ఈ కార్యక్రమమునకు బద్వేల్ సొసైటీ గౌరవాధ్యక్షులు బోలా నారాయణ అధ్యక్షులు కందుకూరి చెన్నయ్య ఉపాధ్యక్షులు రొయ్యల కృష్ణ, సెక్రెటరీ నాగేటి రవి టెంకాయలు సమర్పించడం అయినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి పెద్ద చెరువుల నీరు లేక చాపలపై జీవనం గడుస్తున్న మా సొసైటీ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురు అయ్యేవారమని ఈ మధ్యకాలంలో కురిసిన వర్షాలకు రాచరు అరువు మారడం అదేవిధంగా చుట్టుపక్కల ఉన్న వాగులు వంకలు పొంగి పొల్లిపోవడంతో పెద్ద చెరువు నిండుకుండలా మారి అలుగు మారడం రైతులకు వాటిపై జీవనం సాగిస్తున్న మాకు చాలా వరకు ఆదాయం వనరులు సంపాదించేందుకు వీలు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గగ్గరశ్రీనివాసులు జింకా పెంచలయ్య,కనేకంటి శ్రీనివాసులు, నిమ్మల నరసింహులు బోయిన సుబ్బరాయుడు,బోలా వెంకట కుమార్ మరియు ఫిషర్మెన్ డైరెక్టర్లు సభ్యులు అందరూ కలిసి మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద చెరువు పూర్తిగా నిండినందుకు రైతులు,మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు..